# తనవాడొకవస్తే..

## గొల్లపూడి పద్మజారాణి

ఈ వేళ హెడ్‌మిస్ట్రెస్ కోమలా మేడమ్ రాలేదు కాబట్టి ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తున్న నాకు వర్క్ హెవీగా వుంది. అందులో ఈ రోజు రెండవ తేదీ. ప్రతినెలా మొదటివారం రోజులు ఫీజెస్ హెవీగా వుంటాయి కాబట్టి బిజీగా వుంటుంది.



"ఎక్స్‌క్యూజ్‌మీ మేడమ్" అన్న స్వరం విని అకౌంట్‌బుక్‌లో ఫీజెస్ వివరాలు ఎంటర్ చేస్తున్న నేను తలెత్తి చూశాను. ఎదురుగా నల్లగా, పొడుగ్గా, దృఢంగా ఉన్న ఒకతను నిలబడి వున్నాడు.

"ఎస్... వాడ్డూయూ వాంట్" అన్నాను.

"ప్రిన్సిపాల్ లేరామ్మా?"అన్నాడతను హిందీలో.

"నో... షి ఈజ్ ఆన్ లీవ్. నేను ఇన్‌ఛార్జ్‌ని."

"ఇదుగోమ్మా! మా అబ్బాయి ఫీజు. ఇంకా ఈ అకడమిక్ ఇయర్ ఫైవ్‌మంత్స్ ఉంది కదా! ఫైవ్‌మంత్స్ ఫీజు మొత్తం ఇచ్చేస్తున్నాను."

"ప్లీజ్ టేక్ యువర్ సీట్. మీ అబ్బాయిదే క్లాస్?" అడిగాను.

"ఫోర్త్‌క్లాస్. పేరు కిరణ్" అన్నాడతను కూర్చుంటూ.

"ఓ... టూ మంత్స్ బ్యాక్ ఢిల్లీ సెంట్రల్ స్కూల్ నుండి వచ్చి జాయిన్ అయిన అబ్బాయేనా? సో... యూ ఆర్ హిజ్ ఫాదర్... ఎ సోల్జర్..." అన్నాను కుతూహలంగా ముందుకు వంగి.

"యస్ మేడమ్... నేను ఆర్మీలో ఉంటాను. ఏడాదికో, రెండేళ్లకో ఓసారి వచ్చి పోతుంటాను. నా భార్యకు చదువురాదు. పిల్లాడ్ని చదివిస్తుంది గానీ, వాడి ప్రోగ్రెస్ గురించి ఆవిడకు తెలీదు. వాకా పట్టించుకునే అవకాశం లేదు... ఎలా."

చదువుతున్నాడమ్మా మావాడు? మీరా క్లాస్ కెళ్తారా?" సంభాషణంతా హిందీలో సాగుతోంది.

"ఆ... వెళ్తాను. క్వార్టర్లీ ఎగ్జామ్స్‌లో ఎనిమిదవ ర్యాంక్ వచ్చింది. ఇంకా బాగా చదవాలి. కొంచెం మేథ్స్‌లో పూర్..."

"ట్యూషన్ పెట్టించామమ్మా! అయినా తక్కువ మార్కులు వస్తున్నాయా?"

"ట్యూషన్ పెట్టించినంత మాత్రాన ఎక్కువ మార్కులెలా వస్తాయి?" కృషి కూడా ఉండాలి. మీ అబ్బాయిని మా స్కూల్‌లో చేర్పేముందు వాళ్ళక్లాస్‌లో పిల్లలకి "ఢిల్లీ సెంట్రల్ స్కూల్ నుండి ఒకబ్బాయి వస్తున్నాడు. మంచి స్టాండర్డ్ ఉంటుంది" అని నేను చెప్తే వాళ్ళు "అయితే మేం ఇంకా బాగా చదివి ఆ అబ్బాయి కన్నా ఎక్కువ మార్కులు తెచ్చుకుంటాం" అన్నారు ఉత్సాహంగా. కానీ అబ్బాయి జాయిన్ అయినాక చూస్తే స్టాండర్డ్ ఏమీ ఎక్కువగా లేదు. హి ఈజ్ ఎన్ ఏవరేజ్ స్టూడెంట్" అన్నాను.

"అక్కడున్నప్పుడు బాగానే చదివేవాడమ్మా! ఇక్కడికొచ్చాక ఆటలెక్కువైనాయి. చదువు మీద ధ్యాస తగ్గింది. నేనా ఈ పూట ఒక చోటుంటే ఇంకొకపూట ఇంకోచోట. స్థిరంలేని జీవితమై పోయింది. ఇదిగో ఇప్పుడు చూడమ్మా! దాదర్ఎక్స్‌ప్రెస్‌కి వెళ్లాలి. అర్జంట్‌గా బయల్దేరి రమ్మని కెప్టెన్ టెలిగ్రాం ఇచ్చాడు."

"ఎక్కడికెళ్లాలి?"

"మామూలుగా అయితే సైనికులు ఎప్పుడైనా గానీ, ఎక్కడికెళ్తున్నారో ఎక్కడుంటారో ఎవరికీ చివరికి భార్యకి కూడా తెలియనీయకూడదు. కానీ అడిగారు కాబట్టి చెప్తున్నానమ్మా! కాశ్మీర్ నుండి వందమైళ్ల దూరంలో ఉన్న కొండల మధ్య డ్యూటీ!"

"మీ డ్యూటీ గురించి ఇతరులకెందుకు చెప్పకూడదు?"

"ఏముందమ్మా? ఎవరైనా విదేశీ గూఢచారికి మా డ్యూటీ గురించిన వివరాలు తెలిస్తే కష్టం కదా! అందుకే ట్రైన్‌లో కూడా మేము సైనికులమని చెప్పుకోము సాధారణంగా. కొన్ని . ముఖ్యమైన సందర్భాల్లో డ్యూటీమీద వెళ్తున్నప్పుడు ట్రయిన్‌కుండే మిలట్రీకోచ్‌లో ఎక్కము. మామూలు బోగీల్లోనే ఎక్కి ఎవరైనా 'ఎందాకా' అంటే ఆ రైలు ఏ ఊరివరకు వెళ్తుందో ఆ వూరువరకు వెళ్తున్నామని చెప్తాము.

'ఏం పని చేస్తారు?' అని అడిగితే అక్కడ ఫలానా హోటల్‌లో సర్వర్ పని చేస్తున్నామనో లేక ప్రయివేట్ కంపెనీలో పని చేస్తున్నామనో చెప్తాం.

ఒక్కోసారి మాపై ఆఫీసర్స్ మమ్మల్ని టెస్ట్ చెయ్యడానికి మఫ్టీలో మామూలు ప్రయాణీకుల్లాగా ప్రయాణం చేస్తుంటారు. మాటలు కలిపి వివరాలు లాగడానికి ప్రయత్నిస్తారు. పొరపాట్న మా వివరాలు నోరుజారామంటే, తగిన విధంగా ఏక్షన్ తీసుకుంటారు."

"వాళ్లు మిమ్మల్నెలా గుర్తిస్తారు?" అని అడిగాను.

"మా హెయిర్‌స్టయిల్ కొంచెం డిఫరెంట్‌గా ఉంటుంది కదా! అది కాకపోయినా మేము మా వివరాలు చెప్పనంతవరకు వారు మమ్మల్ని గుర్తించలేరు. వివరాలు చెప్తే ఇంక వాళ్లకు తెలియడంలో ఆశ్చర్యమేముంది?"

"ఇప్పుడు మీరు కాశ్మీర్ చేరాక అక్కడ్నుండి మీరు వెళ్లాల్సిన ఏరియాకు ఎలా వెళ్తారు?"

"ఇప్పుడు దాదర్‌ఎక్స్‌ప్రెస్‌లో వెళ్లి గుంతకల్‌లో దిగి అక్కడ్నుండి వేరే ట్రయిన్ ఎక్కి ఢిల్లీ వెళ్లాలి. అక్కడ్నుండి ఎయిర్‌పోర్ట్‌కెళ్తే అక్కడ మా ఆర్మీస్టాఫ్‌కోసం సెపరేట్ ప్లేన్ లేదా హెలీకాప్టర్ ఉంటుంది. దాన్లో ఎక్కితే మేం ఏ స్పాట్‌కెళ్లాలో అక్కడికి తీసుకెళ్తారు."

"అవునూ... ఢిల్లీనుండి ఇంతదూరం కడప కొచ్చారేమిటి?"

"ఈవైపు మా వైఫ్ రిలేటివ్స్ చాలామంది ఉన్నారు. మాది మతాంతర వివాహం. ఢిల్లీలో మా వైఫ్ ఒకత్తే పిల్లల్తో ఒంటరిగా వుండడానికి ఇష్టపడకపోతే ఫ్యామిలీ ఇక్కడకు షిఫ్ట్‌చేశాను. నేనూ ఆర్మీనుంచి మానుకుని వచ్చేద్దామనుకుంటున్నాను. మా చేత వాళ్లు ఇన్నేళ్లు చేయాలని బాండ్ రాయించుకుంటారు. దాని ప్రకారం నేనింకా మూడేళ్లు చేయాలి. వాలంటరీ రిటయిర్మెంట్‌కి ట్రై చేస్తున్నాను. కారణాలు వివరిస్తూ అప్లికేషన్ పెట్టుకున్నాను. మొన్న మాపై ఆఫీసర్ పిలిచి "ఒకవేళ రిటైర్‌మెంట్ ఇస్తే ఎలా బ్రతుకుతావు? ఏమిటి నీకు జీవనాధారం?" అని అడిగాడు.

"నా భార్య తల్లిదండ్రులకు లక్షలాస్తి ఉంది. ఇరవై ఎకరాల పొలం వుంది. నా భార్య వాళ్లకి ఒక్కగానొక్క బిడ్డ కాబట్టి ఆస్తంతా ఆమెదే. అక్కడికెళ్లాక అవన్నీ నేను చూసుకుంటాను. ఆదాయం బాగానే వుంటుంది" అని చెప్పాను అంటూ ఆగాడతను.

"అయితే వాళ్లు ఒప్పుకున్నారా?" అడిగాను ఆసక్తిగా.

"లేదమ్మా! 'సర్లే చూద్దాంలే' అని చెప్పి నాకు తెలియకుండా కొంతమంది ఆఫీసర్స్‌ని నా భార్య గ్రామానికి పంపించారు ఎంక్వయిరీకి. తీరా వెళ్తే ఏముంది? నా అత్తామామలకు నా భార్య ఒక్కతే కూతురుకాదనీ, ఆమెకు ముగ్గురన్నలూ, ఇద్దరక్కలూ ఉన్నారనీ, నా అత్తామామలకు ఒక ఎకరం కొబ్బరితోట తప్ప ఏమీ లేదని తేలింది."

"ఏమిటి... అయితే నిజంగా మీ వైఫ్ తల్లిదండ్రులకు ఒక్కగానొక్కతె కాదా?" ఆశ్చర్యంగా అడిగాను.

"కాదు వాళ్లడిగినప్పుడు సరిగ్గా సరిపోయేదేదో ఒకటి చెప్పాలి కదాని అలా చెప్పేశాను. ఆ తరువాత నేను మా అధికారులకు చెప్పిన అబద్ధాన్ని వివరిస్తూ నా బావమరుదులకూ, వదినగార్లకీ ఉత్తరాలు వ్రాసి రహస్యంగా పోస్ట్ చేయించాను.

"రహస్యంగానా?"

"అవును. నా ఫ్రెండ్‌ను బ్రతిమిలాడి వాడి ద్వారా..."

"ఎందుకలా?"

"మేము ఎవరికి వ్రాసిన లెటర్స్ అయినా, ఎంత పర్సనల్ అయినా మా ఆఫీసర్స్ వాటిని పరిశీలిస్తారు. సెన్సార్ చెయ్యాల్సినవేమైనా ఉంటే సెన్సార్ చేసి, అప్పుడు ఆ లెటర్స్‌ను పోస్ట్ చేస్తారు. కాబట్టి అన్ని లెటర్స్ వారి ద్వారానే వెళ్తాయి. అందుకని అప్పుడప్పుడు లెటర్స్ దొంగతనంగా పోస్ట్ చెయ్యకతప్పదు. అందులో ఇలాంటి వ్యవహారాలు..." అన్నాడు నవ్వుతూ.

"మీరెక్కడుంటారో మీ భార్యక్కూడా తెలియనీరు కదా... మరి ఆవిడ మీకు లెటర్స్ ఎక్కడికి వ్రాస్తారు?"

"మా హెడ్ ఆఫీస్‌కి. మేము అక్కడ్నించి కలెక్ట్ చేసుకోవాలి"

"మీ పేరు?"

## పెద్దమనిషయ్యాను



సెక్సీ పూజాబేడీ ఈమధ్య 20 దాటి 21లోకి ప్రవేశించింది. ఆ సందర్భంగా పెద్ద పార్టీ చేసి — 'నేను పెద్ద మనిషినయ్యానోచ్!' అంటూ తెగ ఆనందపడిపోయింది. పెద్దమనిషి కాకముందే ఎంతో చేసిన పూజ ఇకపై ఏం చేయనుందోనని కామెంట్ చేస్తున్నారు పరిశ్రమలోనివారు.

### స్వర్గం — నరకం

మనం పోయాక స్వర్గానికి వెడతామా? నరకానికి వెడతామా? అడిగింది భార్య భర్తను.

నిన్ను కట్టుకున్న పుణ్యానికి నేను స్వర్గానికి, పుస్తకాల్లో చదివి, పిచ్చివంటలు వండి, నా ప్రాణాన్ని పిండేస్తున్నందుకు నువ్వు నరకానికి — పోతాం చెప్పాడు భర్త.

— జె.ఎల్. నరసింహం

"అమీర్"

రిసీట్ మీద ఫాదర్స్ నేమ్ అన్నచోట అతని పేరు వ్రాసి, అతని కందించాను.

"మీ వాళ్ళకి మీ అబద్ధపు వ్యవహారాన్ని గురించి ముందే వ్రాశారు కదా! మరి ఆఫీసర్స్‌కి అసలు నిజం ఎలా తెలిసింది?"

"మా వాళ్ళ తెలివితక్కువ వాళ్ళు కారుగా! వాళ్ళిలాంటవి ఎన్ని చూశారో! అందుకే తెలివిగా నా భార్యవాళ్ళ గ్రామానికెళ్ళి అక్కడ చుట్టుప్రక్కల ఎంక్వయిరీ చేసి తెలుసుకున్నారు. మా ముగ్గురు బావమరుదుల్లో ఒకడు ఇక్కడే కడప రేడియో స్టేషన్‌లో పనిచేస్తున్నాడు. ఎలా కనుక్కున్నారో ఇక్కడ పనిచేస్తున్నాడని, ఆఫీసర్స్ ఇక్కడికి వచ్చారుట. అతడ్ని కలుసుకుని తామెవరో చెప్పకుండా, ఏదో రేడియోస్టేషన్ గురించి మాట్లాడుతూ, మెల్లగా అతని వివరాలన్నీ కనుక్కున్నారు. అతనికేం తెలుసు? మామూలుగా అన్నీ చెప్పేశాడు. ఈ విధంగా వాళ్ళ గ్రామంలో విన్నదాన్ని ఇతనిద్వారా నిర్ధారణ చేసుకున్నారు. తరువాత వాళ్ళ తమ ఐడెంటిటీని బయటపెడ్తే ఇతను కంగారుపడిపోయాడట. ఇప్పుడు నేవెళ్ళాక తప్పనిసరిగా ఆఫీసర్స్ పిలుస్తారు. సంజాయిషీ చెప్పుకోవాలి."

"ఎందుకొచ్చిన తంటాలండీ ఇవన్నీ? ఈ మూడేళ్ళ కంటిన్యూ అయిపోవచ్చుగా?"

"మీకు తెలీదమ్మా! అందులోని బాగలు. తెలిసీ తెలియని వయసులో 'ఆర్మీ... ఆర్మీ' అంటూ పరిగెడతాము. చేరాక తెలుస్తుంది అక్కడా ఎన్ని మోసాలుంటాయో. ఎంతటి కష్టాలెదుర్కోవలసి వస్తుందో!"

"బావుంది... ప్రతి సైనికుడూ మీలానే అనుకుంటే మన ఆర్మీలో ఒక్కరు మిగలరు. మనదేశ రక్షణకై నడుం కట్టిన మీరు ఎలాంటి కష్టాల్నయినా ఎదుర్కోవాలి గానీ, ఇలా వెన్ను చూపితే ఎలా?"

"అందుకు తగిన ప్రోత్సాహం ఏదీ? ప్రోత్సాహం మనిషికి అంతులేని బలాన్నిస్తుంది. మీలాగా చిన్నవయసులో ఉన్నప్పుడు అనుభవం లేక కేవలం అక్కడా. ఇక్కడా విన్నవాటి ద్వారా ఏవేవో ఊహించుకునే సైన్యంలోకి వెళ్తాం. ఏమిటీ సామాన్య సైనికులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు? దేశరక్షణకై ప్రాణాలొడ్డి పోరాడి, గెలుపు సాధిస్తే మెడల్స్, సత్కారాలు కెప్టెన్స్‌కి. అవన్నీ ఎందుకు? దేశం కోసం ప్రతిఫలం ఆశించకుండానే ఏదోచేశామని మనసు తృప్తి పరచుకున్నా, మాకు సైనిక శిబిరాల్లో కనీస అవసరాలు కరువయ్యాయి."

అయినా, ఏమాటకామాటే చెప్పాలమ్మా! మన దేశమాతకోసం ఎన్నికష్టాల్నయినా సహించి పోరాడడం మన కర్తవ్యం. ఎక్కడ, ఏ డిపార్ట్‌మెంట్‌లో అయినా మంచీ, చెడూ రెండూ ఉంటాయి. చెడువైపు దృష్టిని నిలుపక, మంచివైపు ఆకర్షితమైతే మనం చేసే పనిపట్ల మనకు ఇష్టం, గౌరవం ఏర్పడతాయి. మనదేశం సురక్షితంగా ఉండి, సస్యశ్యామలమై ఉంటే మనం పొందే ఆనందం ముందు ఇలాంటి చిన్నచిన్న కష్టాలేమాత్రం? నిజంగా నేను సైనికుడి నయినందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. నా పట్ల నాకే గౌరవం కలుగుతోంది. అయితే, చేరేముందు ఊహించిన పరిస్థితులు, చేరాక లేవని తెలిసి కొంత బాధ అంతే! ఇక నేను వాలంటరీ రిటైర్మెంట్‌కు కొన్న పర్సనల్ ప్రాబ్లమ్స్ వలన ప్రయత్నిస్తున్నాను. అంతేగానీ, దేశం కోసం ప్రాణాలర్పించలేని పిరికివాడినై కాదు."

అతని దేశభక్తికి మనసులోనే చేతులు జోడించాను. పనవ్వ కాఫీలు తీసుకొచ్చింది. వాటితో పాటు, నేను కాఫీ తాగనుకాబట్టి, నాకోగ్లాసుపాలు నేను పాలందుకుని, అమీర్‌కు కాఫీ అందించి "అవ్వా! మన్నొకటి తీసుకుని, మిగిలినవి టీచర్సుం దరికీ ఇచ్చెయ్యి" అన్నాను.

"థాంక్స్ మేడమ్" అన్నాడు కాఫీ అందుకుంటూ అమీర్.

"వెల్‌కమ్. మీరేదైనా ఆపరేషన్స్‌లో పనిచేశారా? అంటే స్వర్ణదేవాలయం గొడవల్లో గానీ లేదా శ్రీలంక సమస్యల్లో గానీ... ప్రస్తుతం జమ్మూ కాశ్మీర్ గొడవల్లో గానీ..."

"ఆ... ఇప్పుడు నేనెళ్లేది జమ్మూ సరిహద్దులకే ... స్వర్ణదేవాలయంలో ప్రవేశించడానికి వెళ్లిన బెటాలియన్ వేరమ్మా! మేం కాదు. మమ్మల్ని శ్రీలంక పంపించారు."

"శ్రీలంకలో మీ అనుభవాలేమిటి?" ఆసక్తిగా అడిగాను.

"మేమంతా ఒక ప్లేన్‌లో మా కెప్టెన్ ఒక్కడూ ఒక ప్లేన్‌లో శ్రీలంక వెళ్లాం. మా శిబిరం ఒక చోట వేసుకున్నాం. అక్కడ 'సుకన్య' అని ఒక పెద్ద స్టార్ హోటల్ ఉందమ్మా. మేమంతా కలిసికట్టుగా ఆ హోటల్‌లో కెళ్ళేసరికి ఆ హోటల్ ఓనర్ ఎక్కడివక్కడ వదిలేసి పారిపోయాడు. ఇప్పుడు అల్లర్లు సద్దుమణిగాయి గానీ మేం వెళ్లినప్పుడు పరిస్థితి ఎంతో ఉద్రిక్తంగా ఉండేది. ఎవరైనా విద్రోహక చర్యలు చేస్తున్నారన్న అనుమానం వస్తే వాళ్ని కాల్చి చంపేయాలన్న ఆర్డర్స్ ఉండేవి. సరే... ఆ ఓనర్ పారిపోయాక లోపలికెళ్లి చూస్తే వాళ్ల క్యాష్ కౌంటర్‌లో దాదాపు అరవైవేల రూపాయలదాకా డబ్బుంది."

"తీసుకున్నారా?" నవ్వుతూ అడిగాను.


"ఎక్కడమ్మా? తీసుకుంటే ముందు మా కెప్టెన్ చంపుతాడు. ఎలాగో కెప్టెన్ కన్నుగప్పినా మన కస్టమ్స్ వాళ్లొదలరు. ఆ డబ్బంతా అలాగే వదిలేశాం. పక్కనే ఒక పెద్ద ఫ్యాన్సీ షాప్ ఉంది. మేం ఆ షాప్ వైపు వెళ్ళేసరికి అక్కడుండే వాడూ పారిపోయాడు. మేం షాపంతా కలియదిరిగి కొన్నిరకాల పౌడర్స్, సెంట్స్ తీసుకుని బయటపడ్డాం."

"అవి మాత్రం ఎలా తీసుకొచ్చారు ఇండియాకి?"

"ఇండియాకా? ఇంకా నయం. తీసుకున్న ఆ పౌడర్స్ సీల్ తీసి మా ఒంటినిండా, తీసుకెళ్లిన మా బట్టలనిండా, మేం వున్న శిబిరమంతా, మేం పడుకునే పరుపు, దుప్పట్ల మీదా చల్లేశాం. ఇంకా మిగిలి ఉంటే ఏం చేయాలో తోచక మా బట్టలకీ, అండర్‌వేర్స్‌కీ స్ప్రే చేసుకున్నాం. మిగిలిన సెంట్లని ఏం చెయ్యాలో తోచక మేం ఎక్కివచ్చిన ప్లేన్‌కి మొత్తం బాటిల్స్‌లో ఉన్నదంతా పూసేశాం."

"పాపం... ఎందుకలా? అవన్నీ షాప్‌లోనే ఉంచెయ్యాల్సింది."

"మేం కాకపోయినా, ఆ షాప్ మొత్తం ఎవరో



ఒకరు లూటీ చేసుకుపోవాల్సిందే... ఆ మజా ఏదో మేమే అనుభవిద్దామని''

''బావుంది...'' నవ్వాను.

''ఒకసారేమయిందంటేనమ్మా! మేము ప్రభాకరన్... తెలుసుగా ఎల్.టి.టి.ఇ.నాయకుడు. ఆయన స్థావరం తెలుసుకోవాలని ప్రణాళిక వేసుకున్నాం. అందరం తలొక వాకీటాకీ తీసుకున్నాం. అందరం గ్రూప్స్‌గ్రూప్స్‌గా తలొకదోవకి విడిపోయాం. అన్ని ఇన్‌స్ట్రక్షన్స్ మా కెప్టెన్ ముందే ఇచ్చేశాడు. ఎలా కనిపెట్టారోగానీ... ప్రభాకరన్ గ్రూప్ వాళ్లు మా ప్లాన్ కనిపెట్టారు. వాళ్లేం చేశారో తెలుసామ్మా? ఒక దోవలో వెళ్తున్న మా వాళ్ల వాకీటాకీలను ట్రాప్‌చేసి 'మేం ప్రభాకరన్ స్థావరం కనిపెట్టాం. అందరికీ మెసేజ్ పంపించాం. మీ గ్రూప్‌లో నుండి ఎవరైనా ఒక్కరు మాత్రం నేను ఇస్తున్న ఇన్‌స్ట్రక్షన్స్ ప్రకారం వచ్చేయండి. మిగిలిన వాళ్లు వెనక్కి వెళ్లిపోండి. అందరం ఒకేసారి ఈ ప్రదేశంలో కలిస్తే ప్రమాదం అందుకని అంటూ కొన్ని గుర్తులు చెప్పారు.''

కోడ్ వర్డ్‌తో సహా కరెక్ట్‌గా చెప్పడంతో వీళ్లకి అనుమానం రాలేదు. మా వాళ్లే మాట్లాడుతున్నారనుకున్నారు. ఆ గ్రూప్ నుండి ప్రభాకరశాస్త్రి అని మావాడే ఆంధ్రా అతను. వాళ్లిచ్చిన ఇన్‌స్ట్రక్షన్స్ ప్రకారం వెళ్లాడు. మిగిలిన వాళ్లు వెనక్కి తిరిగి వచ్చి మా గుడారంలో ఎవరూ లేకపోవడంతో కొంచెం కంగారుపడ్డారు. చాలాసేపు వెయిట్‌చేసినా మిగిలిన గ్రూప్స్ వాళ్లు రాకపోవడంతో ఏదో పొరపాటు జరిగిందని ఊహించారు.

సాయంత్రానికల్లా మాకెవరికీ అతని స్థావరం జాడ తెలియకపోవడంతో నిరాశతో తిరిగొచ్చాం. తిరిగొచ్చాక ఆ గ్రూప్ వాళ్లు చెప్పింది విని చాలా బాధపడ్డాం. అది ఎవరికుట్రో అర్థం అయింది. వాళ్ల స్థావరానికి ఒంటరిగా వెళ్లిన ప్రభాకర్‌ని ప్రాణాల్తో వదలరని మాకు తెలుసు. కనీసం శవాన్నయినా చూడగలుగుతుతామో లేదో అనుకుని బాధపడ్డాం.

తరువాత రోజు వాళ్ల దగ్గర్నుండి మాకు మెసేజ్ వచ్చింది. 'తమ జోలికి రావడానికి ప్రయత్నిస్తే ప్రభాకర్‌కి పట్టినగతే పడుతుందనీ, అతని శవాన్నీ తామే పాతిపెట్టేశామని, అతని బట్టలు, వాచ్ వగైరాలు కావాలంటే మా గుడారానికి ఆరు ఫర్లాంగుల దూరంలో రావిచెట్టు క్రింద ఉన్నాయని ఆ మెసేజ్ సారాంశం.

నేనే వెళ్లి ఆ బట్టలు, అవీ తెచ్చానమ్మా! నిజంగా ఇది చాలా, చాలా దురదృష్ట సంఘటనమ్మా! నాకున్న మంచి స్నేహితుల్లో అతనూ ఒకడు'' చెప్తున్న అమీర్ కళ్లు చెమ్మగిల్లాయి.

''ఓహ్... అయామ్ సారీ... మీ హిస్టరీ అడుగుతూ, మీ చేదు జ్ఞాపకాన్ని వెలికితీసి బాధపెడ్తున్నానేమో!''

''అదేం లేదమ్మా! తెలుసుకోవాలన్న ఉత్సాహం ఉండడం మంచిదే! ఆ తరువాత మా మనసును మెలిపెట్టిన మరో సంఘటన జరిగింది.''

ఒకవాడు ప్రభాకరన్ గ్రూప్‌వాళ్లు మా పైన అటాక్‌చేశారు. మేం వాళ్లను ఎదుర్కొన్నాం. నాకు అత్యంత ఆప్తమిత్రుడు జోగ్దార్‌సింగ్ చాకచక్యంగా వారి తూటాలను తప్పించుకుంటూ ఎదురుకాల్పులు జరుపుతున్నాడు. చాలా మంచివాడు.

ప్రభాకరన్ గ్రూప్‌వాళ్లు మా సైనికుల్లో ఎవరైనా తమిళియన్‌లా అనిపిస్తే ''ఒరేయ్ తంబిరా...'' అంటూ గట్టిగా అరిచేవారు. ఇంక అతని జోలికి ఎవరూరారు. ప్రాంతీయాభిమానం అంటే ఇదేనమ్మా! సిక్కులు కనిపిస్తే ''ఒరేయ్... సింగాలురా'' అంటారు. అంతే అతని ప్రాణాలు పోవాల్సిందే... అలాగే ఆంధ్రా వాళ్లయితే 'అన్న' అని, అట్లా కోడ్‌వర్డ్స్ పెట్టుకున్నారు. ఒకసారి నేను, ప్రాణ్, రవీంద్ర అనే పార్శీ అతనొకడు ప్రభాకరన్ వాళ్ల స్థావరం కనుక్కోడానికి వెళ్తున్నాం. రవీంద్ర అవడానికి పార్శీవాడయినా, ఎక్కువకాలం మద్రాస్‌లో ఉండడంతో కట్టూబొట్టూ మదరాసీల్లా ఉంటాయి. ప్రభాకరన్ గ్రూప్‌వాళ్లు ప్రక్కనున్న పొదల్లోంచి హఠాత్తుగా లేచి నిలబడ్డారు.

మేం అలర్ట్ అయ్యాం. రవీంద్రని చూసి 'ఒరేయ్... తంబిరా'' అన్నాడొకడు పెద్దగా. అంతే వాళ్లు రవీంద్రని పట్టించుకోవడం మానేసి మిగిలిన మా ఇద్దరిపై విరుచుకుపడ్డారు నిజంగా నా పెళ్లాం తాళి గట్టిదమ్మా! నేను వాళ్లపై ఎదురుకాల్పులు జరుపుతూ పొదలమాటుగా నక్కి నన్ను నేను సేవ్‌చేసుకోగలిగాను. పాపం ప్రాణ్ వాళ్ల ఘాతుకానికి బలయ్యాడు. నేను శిబిరానికొచ్చాక మా కెప్టేన్ రవీంద్రని పట్టుకుని చెడామడా దులిపేస్తున్నాడు. ''నువ్వు తమిళియన్‌లా ప్రిటెండ్ చేసి ఉంటావు. లేకపోతే ఎందుకు వదిలేస్తారు? వదిలేయగానే వెన్నుచూపి వచ్చెయ్యడమేనా?'' అంటూ. సరే జోగ్దార్ విషయానికొస్తే పోరాటం భయంకరంగా సాగుతోంది. ఇంతలో దురదృష్టవశాత్తూ ప్రభాకరన్ గ్రూప్ వాళ్లలో ఒకడు తుపాకీ పేల్చినప్పుడు జోగ్దార్ కాలి చీలమండలోంచి ఐదుతూటాలు దూసుకుపోవడంతో అతను గట్టిగా అరుస్తూ క్రిందపడి విపరీతమైన బాధతో నేలమీద పడి దొర్లసాగాడు.

మేమందరం అతడి వైపుకి వెళ్లి, లేపి క్యాంప్‌కి తీసుకెళ్లడానికి వీల్లేకుండా ప్రభాకరన్ గ్రూప్‌వాళ్లు చాలామంది మాపైన దాడిచేశారు. వాళ్లని తప్పించుకు వెళ్లడానికి ప్రయత్నిస్తే మాకు చావుతప్పదు. పోనీ, జోగ్దార్‌నలా వదిలేస్తే వాళ్లు అతడ్ని బందీచేసి, అతని ద్వారా మమ్మల్ని సాధిస్తారు. మా-

## బికినీ వద్దు



కూతురు కరిష్మాకపూర్ సినిమాల్లో నటించడమే ఇష్టంలేని రణధీర్‌కపూర్ 'ప్రేమఖైదీ'లో ఆమె బికినీ ధరిస్తావంటే మండిపడ్డాడట. అయినా అమ్మమాట వేదవాక్కు అయిన కరిష్మ, బబిత సలహామేరకు 'ప్రేమఖైదీ'లో ఇలా కనిపించింది.

## జెబా అభిమానం



'హెన్నా'లో కథానాయికగా నటిస్తున్న పాకిస్తాన్ నటి జెబా భక్తియార్‌కి బొంబే వాతావరణం నచ్చిందట. ఇండియా—పాకిస్తాన్ అన్న భేదం నాకు లేదు. మంచి ఆఫర్ ఏదివచ్చినా నేను తప్పకుండా చేస్తానని అంటున్న జెబా ప్రస్తుతం ఉర్దూ టివి డ్రామా 'అనార్కలి'లో నటించేందుకు అంగీకరించింది.

కెప్టెన్ వెంటనే నా వైపు చూసి 'షూట్ హిమ్' అన్న ఆర్డర్ చేశాడు. నా గుండె గుభిల్లుమంది. నా చేతుల్తో నా ప్రాణస్నేహితుడ్ని ఎలా కాల్చగలను? నా ప్రాణాల్ని నన్నే బలవంతంగా తీసుకోమన్నంతగా బాధపడ్డాను.

నా సందిగ్ధతను, బాధను చూసి, నన్ను ప్రక్కకి నెట్టి నా తోటి జవాన్ అతడ్ని కాల్చేశాడు. నిజంగా ఇట్ వాజ్ ఎ వెరీ బ్యాడ్ ఎక్స్‌పీరియన్స్ మేడమ్..." అమీర్ గొంతు దుఃఖంతో పూడుకుపోతోంది నిట్టూర్చాను.

ఇంకా వివరాలడిగి అతడ్ని బాధపెట్టడం ఇష్టంలేక "థాంక్యూ వెరీమచ్! చాలా విషయాలు చెప్పారు" అన్నాను.

"ఇట్స్ ప్లెజర్ ఫర్ మీ మేడమ్" అన్నాడతను తనను తాను సంబాళించుకుంటూ.

మళ్లీ అతనే అన్నాడు "కాస్త మావాడ్ని బాగా కొట్టయినా సరే దారిలోకి తీసుకురండమ్మా! వాడి ప్రోగ్రెస్ గురించి మా ఇంటికి మా ఆవిడకి అర్థమయ్యేలా తెలియపరచండి. దయచేసి శ్రమగా భావించొద్దు" అంటూ లేచి నిలబడి చేతులు జోడించాడు.

"అలాగేనండి... మీరింతగా చెప్పాల్సిన పని లేదు. అది మా బాధ్యత. మీ కుర్రాడ్ని గురించి మీరు బెంగపెట్టుకోకండి. త్వరలో బాగా పిక్అప్ అయ్యేలా మేం చూస్తాం."

"థాంక్యూ మేడమ్... నేను వెళ్లొస్తాను... ట్రెయిన్‌కి టయిమవుతోంది" అతడు వెళ్లిపోయాడు.

అతడు చెప్పిన విషయాలే మదిలో మెదుల్తూండగా అవి మననం చేసుకుంటూ అలాగే కూర్చుండిపోయాను.

ఇంతలో లాంగ్‌బెల్ కొట్టారు. పిల్లల సందడితో ఈ లోకంలోకి వచ్చి, ఫీజెస్ వివరాలు ఎంటర్ చేయడంలో మునిగిపోయాను. మర్నాడు మా స్కూల్ కరస్పాండెంట్ మురళీమోహన్‌గారు స్కూల్‌కి విజిట్‌కి వచ్చినప్పుడు మాటల మధ్యలో అమీర్ విషయం చెప్పాను. అంతావిని "ఆ... అంతా కబుర్లు మేడం. వాళ్ళకున్నన్ని సౌకర్యాలు ఎవరికున్నాయి? యుద్ధం లేనప్పుడంతా ఊరికే కూర్చుని మేయడం... అన్నీ అతి తక్కువ ధరకి క్యాంటీన్ నుండి తెచ్చుకోవడం, ఫ్రీగా ట్రెయిన్‌లో గానీ మరే ఇతర వాహనాల్లోగానీ ఫ్రీగా తిరగడం... ఏ రిపబ్లిక్‌డే రోజునో, ఇండిపెండెన్స్‌డే రోజునో రాష్ట్రపతి, ప్రధానమంత్రుల వందనాలు స్వీకరించడం ఇదే వాళ్ల పని. ఇక యుద్ధమప్పుడంటారా వాళ్లకోసం నిత్యావసర వస్తువులన్నీ పంపించేసి, మిగిలిన సరుకుల ధరలు విపరీతంగా పెంచేస్తే తినడానికి తిండిగింజలు లేక వాళ్లతో పాటు మనమూ చావాల్సిందే కదా! ఇంక వాళ్ల గొప్పేం వుంది?" అన్నారు.

ఆయన అభిప్రాయాలు దారుణంగా తోచాయి నాకు. సైలెంట్ అయిపోయాను. ఎదుటివారి మాటలు, ప్రవర్తన నాకు నచ్చనప్పుడు మౌనంగా ఉండడం నాకలవాటు. ఎదుటివాళ్లు నా మౌనాన్ని వాదించడం చేతకానితనంగా చిత్రించుకున్నా సరే!

హాఫ్ ఇయర్లీ పరీక్షలయిపోయినాయి.

టీచర్సందరం వెయిటింగ్ రూంలో కూర్చుని కరెక్షన్స్‌లో మునిగివున్నాం.

ఇంతలో మురళీమోహన్ సార్ వచ్చారు. ఎప్పుడూ జోవియల్‌గా, చలాకీగా ఉండేమనిషి, సీరియస్‌గా, అశాంతినిండిన వదనంతో ఉన్నారు. కారణం మాకెవ్వరికీ అర్థం కాలేదు. నా కొలీగ్ సుజాత "వాట్ సర్? ఎనీథింగ్ రాంగ్" అని అడిగింది.

"నో... నో... నథింగ్" అన్నారాయన. మేం ఊరుకున్నాం. మళ్లీ ఆయనే "శేఖర్ ఆర్మీలో చేరతానంటున్నాడు" అన్నారు.

ఆ ఒక్కముక్కతో నాకు అసలు విషయమంత అర్థమైంది. శేఖర్ ఆయన చిన్నతమ్ముడు.


అయినా ఏమీ తెలీనట్లు "మంచిదేకదండి సార్... వాళ్లకున్న సౌకర్యాలు ఎవరికున్నాయి?" అన్నాను.

ఆయనకు నా వ్యంగ్యబాణం కాస్త గట్టిగానే తగిలినట్లుంది మొహం మాడిపోయింది.

"అంటే... అసలు..." ఆయనేదో చెప్పడానికి ప్రయత్నించబోయాడు. ఇంతలో బెల్ మోగింది.

క్లాస్‌కెళ్లే వంకతో నేను లేచి బయటి కొచ్చేశాను.

ఎదుటి వారి విషయంలో స్వర్గతుల్యంగా కనిపించేది, తన విషయానికొచ్చేసరికి నరకప్రాయంగా మారిపోయినట్లు మాట్లాడేవాళ్ళంటే నాకయిష్టం మాత్రమే కాదు అసహ్యం కూడా! అంతేకాదు ఎదుటివారిలో లోపాల్ని మాత్రమే వెదుకుతూ, తమలోపాల్ని గుర్తించలేని వాళ్లను చూస్తే కోపంతో పాటు జాలికూడా మరి! ●




## జయకు తెలుసు

అమితాబ్‌బచ్చన్‌కి నాతో సంబంధం ఉన్న కాలంలోనే రేఖ కూడా అమితాబ్ చుట్టూ తిరుగుతుండేది. ఈ విషయాలన్నీ అమితాబ్ భార్య జయకు తెలిసే జరిగేవి. అయితే అతని విషయాల్లో ఆమె జోక్యం చేసుకోరాదనే కండిషన్‌పైనే వారిద్దరూ పెళ్ళి చేసుకోవడం వల్ల జయ ఆ విషయాలేమీ పట్టించుకునేది కాదు — అంటూ పాత జ్ఞాపకాలు పత్రికల వారితో చెబుతోంది పర్వీన్‌బాబీ.

